
# భూపాలపల్లి అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

- ఇప్పటికే పట్టణ రూపురేఖలు మార్చినం
- గెలిచిన వెంటనే మరింత అభివృద్ధికి ప్రణాళిక
- ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయిస్త
- కోట్లాది రూపాయలతో జంగేడును అభివృద్ధి చేశా
- పార్టీ మారే వాళ్లతో ఇబ్బంది లేదు
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి


జంగేడులో బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ) : 'కుగ్రామంగా ఉన్న భూపాలపల్లిని మున్సిపాలిటీగా మార్చిన.. అనంతరం సీఎం కేసీఆర్ జిల్లా కేంద్రంగా చేసి, ఊహించని అభివృద్ధి చేశారు. అభివృద్ధి పనులతో పట్టణ రూపురేఖలు మార్చిన.. మళ్లీ గెలిచిన వెంటనే మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయించి సమగ్ర అభివృద్ధి జరిపిస్తా' అని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని జంగేడు, పుల్లూరు రామయ్యపల్లి వార్డుల్లో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. వార్డుల్లో చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ మళ్లీ గెలిపిస్తే 'మీకు అండగా ఉండి అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తా'నని హామీ ఇచ్చారు. పార్టీ మారే నాయకులతో ఇబ్బంది లేదని, వారికి బీఆర్ఎస్ చేసిన మేలు మరిచి పోయి పార్టీని వదిలి పోవడం ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. పేదోడికి న్యాయం చేయడంలో తాను ముందుంటానన్నారు. జంగేడులో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించానని, బస్తీ దావఖాన ఏర్పాటు చేసి ఎంబీబీఎస్ డాక్టర్‌ను కేటాయించినట్లు వివరించారు. మెడికల్ కళాశాల, 100 పడకల దవాఖాన ఏర్పాటు చేయించానని, దానిని 500 పడకలకు పెంచబోతున్నామని, అన్ని రకాల ఆపరేషన్లు ఇక్కడ జరుగుతాయన్నారు. జంగేడులో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయించడంతో భూముల ధరలు ఆకాశాన్నంటాయని, రోడ్డు వెడల్పులో కొందరు ఇళ్లు కోల్పోయి ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని వారి జాబితాను తెప్పించుకుంటున్నానని, గృహలక్ష్మి పథకం వర్తింపజేసి న్యాయం చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ద్వారా పేదలకు మరింత భరోసా ఇచ్చారన్నారు. తాను మాటిస్తే తప్పనని, ఈసారి ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, వార్డు కౌన్సిలర్లు దార పూలమ్మ, బద్ది సమ్మయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు దొంగల ఐలయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిల్లి వేణు, అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, నాయకులు సారంగపాణి, మాకోటి ఓదేలు, కొలిపాక రవి, సంకటి మొగిలి, ప్రభాకర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, కుమార్, ఆకుల మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.


కృష్ణకాలనీ: పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

***బీజేపీ నుంచి భారీగా చేరికలు***

మున్సిపాలిటీ పరిధిలోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ కోలవేన ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకుడు మోతె రాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రఘు, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షుడు బోయిని అనిల్, కిసాన్ మోర్చా పట్టణాధ్యక్షుడు మోతె రమేశ్, 11వ వార్డు యూత్ అధ్యక్షుడు కొడారి రాజ్‌కుమార్, పెద్దకుంటపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడు గుగులోత్ వినోద్, బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి బానోత్ రమేశ్, రాజుతో పాటు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా జంగేడు గ్రామానికి చెందిన 50 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. సాయిచరణ్, టీ రాజు, ఎస్ రాకేశ్, ఎం అశోక్, కే నగేశ్, అఖిల్, రాజ్‌కుమార్, రమణ, వెంకటేశ్, కుమార్, నగేశ్, అరవింద్, సుమారు 50 మంది చేరగా, ఎమ్మెల్యే గండ్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

***కాంగ్రెస్‌కు ఓటు వేస్తే చిమ్మ చీకట్లే***

కృష్ణకాలనీ: రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరమణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు లక్ష్మీనగర్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారెంటీ లేని గ్యారెంటీల కాంగ్రెస్ పార్టీని నమ్మితో రాష్ట్రంలో చిమ్మ చీకట్లు రావడం ఖాయమన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ అందిస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటువేస్తే భూపాలపల్లిలో అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ.. వెంకటరమణారెడ్డి నియోజకవర్గ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా భావించి, భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నెల రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను ఓటు అభ్యర్థించాలన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కటుకోజ్వుల రాజు, వార్డు ఇన్‌చార్జులు బుర్ర సదానందం, కుమారస్వామి, చంద్రమౌళి, వార్డు అధ్యక్షురాలు ఓరుగంటి లక్ష్మి, సంధ్య, రమణారెడ్డి, పాషా, రమ్య తదితరులు పాల్గొన్నారు.


ఆత్మీయ సమావేశానికి హాజరైన వడ్డెర సంఘం నాయకులు, బీఆర్ఎస్ బృందం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే..

- బీఆర్ఎస్‌ది నిరుపేదల మ్యానిఫెస్టో
- సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం
- మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయం
- నన్ను ఆశీర్వదించి అభివృద్ధికి పట్టం కట్టండి
- ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా..
- ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- కమలాపురంలో వడ్డెర సంఘ ఆత్మీయ సమావేశం
- ఇతర పార్టీల నుంచి 400 మంది బీఆర్ఎస్‌లో చేరిక

మంగపేట, అక్టోబర్ 29: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు కష్టాలే మిగులుతాయని, చిమ్మ చీకట్లు తప్పవని, సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని కమలాపురంలో నిర్వహించిన వడ్డెర సంఘం ఆత్మీయ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ.. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపైనే చర్చ జరుగుతున్నదని, నిరుపేదలకు అండగా నిలుస్తుందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలు వింటే మోసపోయి గోస పడక తప్పదన్నారు. ములుగు ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుంటాటనని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతం వివిధ పార్టీలకు చెందిన 400 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకుడు అజ్మీరా ధరమ్‌సింగ్, మాజీ ఎంపీపీ శేషగిరిరావు, పులుసం పురుషోత్తం, గ్రామ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్, వడ్డెర సంఘం జేఏసీ కన్వీనర్ వీరబాబు, వెంకన్న, క్లస్టర్ ఇన్‌చార్జి ఎండీ కుర్బాన్ అలీ, కర్ర రవీందర్, సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.


మహదేవపూర్: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

- అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై చేరిన నాయకులు,కార్యకర్తలు
- కండువా కప్పి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

మహదేవపూర్, అక్టోబర్ 29: బీఆర్ఎస్ పార్టీలో చేరికల పర్వం కొనసాగుతున్నది. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులో ఇతర పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. ఆదివారం మండలంలోని ఎడపల్లి గ్రామానికి చెందిన సుమారు 15 మంది యువకులు సర్పంచ్ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో మంథనిలోని రాజగృహలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బీఆర్ఎస్ చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం, పుట్ట మధు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మధును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వెమునూరి జక్కయ్య, మండల ఉపాధ్యక్షుడు చకినారపు తారాచందు, ఎడపల్లి ఉపసర్పంచ్ చేకుర్తి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామానికి చెందిన పూతల సడవలి ఆధ్వర్యంలో మధు సమక్షంలో సుమారు 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు.

# వెంకటరమణారెడ్డి గెలుపునకు కృషి చేద్దాం

- ఐక్యంగా పని చేస్తే అత్యధిక మెజార్టీతో విజయం
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి
- నవాబుపేటలో ఇంటింటా ఎన్నికల ప్రచారం


నవాబుపేటలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని హామీలను ప్రజలకు వివరిస్తున్న గండ్ర జ్యోతి

చిట్యాల, అక్టోబర్ 29: భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నవాబుపేట గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను లాభాపేక్షంగా వాడుకొని ఇటీవల సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధా రత్నాకర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని ఖండించారు. ప్రతి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం కోసం పెద్దపీట వేసిన బీఆర్ఎస్‌ను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందని, తొమ్మిదేళ్లలో అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి చేరాయన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం తథ్యమన్నారు. ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకొన్న ఘనత కేంద్రంలోని బీజేపీ, గతంలో పాలించిన కాంగ్రెస్‌కే దక్కిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆ రెండు పార్టీలు బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి బీఆర్ఎస్‌ను, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, పార్టీ మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు తౌటం నవీన్, గ్రామ అధ్యక్షుడు సాదరాజు పాల్గొన్నారు.